# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 07 ఆగస్టు, 2025 | పేజీలు :08


## సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 19, 20, 21, 22 తేదీల్లో జరిగే రంగారెడ్డి జిల్లా రాష్ట్ర మహాసభలో కేంద్రంలోని అన్ని గ్రామాల నుంచి కార్మికులు పార్టీ కార్యకర్తలు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల సమస్యలపై రానున్న స్థానిక ఎన్నికల విషయాలపై రాష్ట్ర మహాసభలలో చర్చించుకోవడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు మండలంలోని 23 గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఎండి బాదుల్లా, రేగుల కుమార్, బిల్డింగ్ సంఘం జిల్లా నాయకులు, ఆరెపల్లి తిరుపతి, బిల్డింగ్ సంఘం మండల నాయకులు, జిల్లా నాయకులు గోదారి లక్ష్మ ణ ఆడితం రమేష్, ఎలుకపెల్లి సమ్మయ్య, దేవనూరి కొమురయ్య, రెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యంపై ప్రజలలో
# నమ్మకం కలిగించాలి



### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా పక్షం/పెద్దపల్లి :** ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించి,టీబీ ముక్త్ భారత్,సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకొని లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని, ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. మనం తక్కువ ఇండ్లు కవర్ చేసినా నాణ్యతతో చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని,సీజనల్ వ్యాధులు నియంత్రణ కోసం అవసరమైన చర్యలు పటిష్టంగా తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వచ్చే రోగులకు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న యంత్రాల మరమ్మత్తులు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 11న జరిగే నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కట్టుదిట్టంగా జరగాలని, 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మందులు పంపిణీ చేయాలని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు ఆగస్టు 18న తప్పనిసరిగా మందు అందేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఎక్కువ గా ఆరోగ్య శ్రీ ఆపరేషన్ లు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన పాటించాలని, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట తప్పని సరిగా జరగాలని అన్నారు. జనరల్ మెడిసిన్ విభాగంలో పని తీరు మెరుగ్గా ఉండాలని అన్నారు. రోగులు, కుటుంబ సభ్యులతో వైద్యులు , సిబ్బంది మర్యాదతో ప్రవర్తించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు చాలా బాగుందని, ఇంకా మెరుగైన సేవలు అందించే సామర్థ్యం మన దగ్గర ఉందని ఆ దిశగా అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే
# సిబ్బందిపై చర్యలు



### కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జీవన నైపుణ్యాలు నేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలోని కేజీబీవీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని 14 కేజీబీవీలకు 2 చొప్పున కుట్టు మిషన్లు, 11 మోడల్ స్కూల్ బాలికల హస్టళ్లకు రిఫ్రిజిరేటర్లు, దోమల నియంత్రణ పరికరాలు అందజేశారు. విద్యార్థులకు కుట్టు మిషన్ల శిక్షణ నేర్పించేందుకు ఇన్ స్ట్రక్టర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఒకేషనల్ కోర్సుల్లో బాగంగా ప్రాథమిక అంశాలు నేర్పించాలన్నారు. అనంతరం స్టోర్ రూం, వంట గది పరిసరాలు కలియతిరిగి సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం బోజనం అందించాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాఖడే మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలుగుతూ సమయం వృథా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి చైతన్యజైని, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి క్రుపారాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ లక్ష్యాలు నెరవేర్చాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట/నస్పూర్:** జిల్లాకు కేటాయించిన వన మహోత్సవ లక్ష్యాలను నూరు శాతం నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణం అందించేందుకు ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా స్థాయిలో కేటాయించిన లక్ష్యాలను శాఖల సమన్వయంతో నెరవేర్చాలి. ప్రతి మొక్కను నాటి, పర్యవేక్షిస్తూ సంరక్షించే బాధ్యత అధికారులు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల విషయమై నిరుపేదలకు గూడు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, నిర్మాణ దశలనుబట్టి బిల్లులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, పనుల పురోగతిని దశలవారీగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. చందారం, దౌడేపల్లి పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలని, త్రాగునీరు శుద్ధంగా ఉండాలని, పారిశుద్ధ్య నిర్వహణ కచ్చితంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పి, వారి చదువు స్థాయిని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, విషజ్వరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలి. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సరోజ, వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# చిన్నారులకు తల్లిపాలు అమృతంతో సమానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లిపాలు పట్టించడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుతాయని చిన్నారులకు తల్లిపాలు అమృతంతో సమానమని ఎంపిడివో శశికుమార్, సూపర్‌వైజర్ శంకరమ్మ, వైద్యాధికారిణి వాహిని లు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులతో అక్షరభ్యాసం, అన్న ప్రసాన కార్యక్రమాలను జరిపించారు. అంగన్వాడీ టీచర్లు ఇంద్ర, వసంత, గంగాభవాని, రాధ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఎసిపిని సన్మానించిన మంథని మార్కెట్ కమిటీ చైర్మన్

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** రామగుండం ఏసిపి మడత రమేష్ ని బుధవారం మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.వారి వెంట ఖానాపూర్ మాజీ సర్పంచ్ దోరగొండ్ల శ్రీనివాస్ యాదవ్, ఖన్సాయిపేట్ మాజీ ఉపసర్పంచ్ నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో బిఎస్‌పిని బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లిలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల,సెక్టార్,బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పొగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో రంగమ్మపల్లిలో సాదువా పద్మ, స్వామిలకు కొన్నేళ్లుగా కూలీనాలీ చేసుకుని గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం ధరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు. ఈ సంధర్భంగా సాదువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెల్లబోసుకున్నారు. రెక్కాడితే డొక్కాడని బతుకులు తమవన్నారు. పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకుని జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

## పేదల ఇండ్లు కూలుస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లో గత 30 ఏండ్లుగా నివాసముంటున్న పేదల ఇండ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని... హైదరాబాదులోని హైడ్రాలాగా ఇక్కడ చేస్తామంటే కుదరదని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు. కరీంనగర్‌లోని 13వ డివిజన్‌లో అస్థపురం కాలనీ, బతుకమ్మ కాలనీ వాసులకు నీటిపారుదల శాఖ అధికారులు ఐదు రోజుల క్రితం ఎల్ఎండి డ్యాం కట్ట నుంచి 200 మీటర్ల దూరం ఉన్న పరిధిలో నివసిస్తున్న ఇంటి యజమానులకు డ్యామ్ సేఫ్టీ నిబంధన ప్రకారం ప్రత్యామ్నాయం చూసుకోవాలని నోటీసులు పంపారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ ఎమ్మెల్యే బుధవారం ఆయా కాలనీలో బిఆర్ఎస్ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గంగులకు కాలనీవాసులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను కన్నీటి పర్యంతమవుతూ వివరించారు. గత 30 ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్నామని, పట్టా ల్యాండ్ అని, ప్రభుత్వం ఇచ్చిన భూములు కావని, అప్పుడు ఇళ్ల నిర్మానానికి పర్మిషన్ ఇచ్చారని, కరెంటు ఇచ్చారని, రోడ్లు వేశారని, నల్లబిల్లులు చెల్లిస్తున్నామని, ఇంటి పన్నులు చెల్లిస్తున్నామని తెలిపారు. వెంటనే నోటీసులు వెనక్కి తీసుకోవాలన్నారు. ఆయనతో పాటు నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మహేష్, నక్క కృష్ణ, సూర్యశేఖర్, రవివర్మ, బిఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రశాంత్ రెడ్డి, ధీరజ్, రజనీకాంత్, నాగరాజు, శ్రీకాంత్, రాజమల్లు, మొగిలి, గంగాధర్, చంద్రయ్య, కుమార్, శ్రీధర్, కృష్ణయ్య, మాధవి అంజలి, 200 మంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిసిల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఉద్యమిద్దాం

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేశ రాజధాని ఢిల్లీలో బిసిల డిమాండ్లపై ధర్నాలు, ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడం పట్ల తెలంగాణ బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చన్న యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగ రంగాల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ 42 శాతం రిజర్వేషన్ ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు పంపించి నెలలు గడిచినా దానిపై నేటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చూస్తుంటే బిసిల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎంత కపట ప్రేమ ఉందో అర్థమవుతోందన్నారు. తాను బిసి ప్రధానమంత్రిని అని చెప్పుకునే మోడీకి బిసి డిమాండ్లు పట్టవా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తెలంగాణ శాసనసభ, శాసనమండలిలో బిసి బిల్లుకు మద్దతు పలికి కేంద్రంలో దానిని వ్యతిరేకంగా వ్యవహరించడం బిజెపి ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లు మిగతా ఎంపిలను కలుపుకుని కేంద్ర ప్రభుత్వాన్ని, ఎంపిలను ఒప్పించి రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్పించాలని, లేకుంటే బిసి ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 13వ రాజ్యాంగం సవరణ చేసి పది శాతం రిజర్వేషన్లు పార్లమెంటులో బిల్లు పెట్టి అమలు చేసిందని, కానీ బిసిల పట్ల మెతకవైఖరి వహించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి బిసిలకు రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని, లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వంపై బిసిలంతా ఐక్యంగా ఉండి ప్రజాఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## రోడ్డు,ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు నిరంతర ప్రక్రియ

**ప్రజాపక్షం/కరీంగనగర్:** రోడ్డు, ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపును నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో ఫుట్ పాత్ రోడ్డు ఆక్రమణలు, పెండింగ్ ఎల్ ఆర్ఎస్, దరఖాస్తులు, విలీన గ్రామాల డివిజన్‌లలో ప్రభుత్వ స్థలాల హద్దుల గుర్తింపు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేకుండా నిర్మాణాలు, భవన నిర్మాణ అనుమతులు, ప్రకటన బోర్డుల పన్నుల వసూళ్లు, అక్రమ ప్రకటన బోర్డుల తొలగింపు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేసూ.. ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రపుల్ దేశాయి మాట్లాడుతూ కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని రేకుర్తి,బొమ్మకల్, సీతారాంపూర్,ఆరెపల్లి, అలుగునూరు, తీగలగుట్టపల్లి, చింతకుంట తదితర విలీన గ్రామాల డివిజన్లలో ప్రభుత్వ స్థలాల గుర్తించి.. వాటికి హద్దులు మార్కింగ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమణ నిర్మాణాలకు గురికాకుండా రెవెన్యూ శాఖ సహయంతో గుర్తించి.. వాటికి మార్కింగ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటికి షోకాజు నోటిసులు ఇచ్చి ఫీల్డ్ లెవల్లో డాక్యుమెంట్ వేరిఫికేషన్ చేసి డిటిఎఫ్ కు రాయాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ఏమున గుర్తించి నగర పాలక సంస్థ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న 2500 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల పరంగా టెక్నికల్ సమస్యలు ఏమున్నా... సంబంధిత శాఖల అధికారులకు కవరింగ్ లెటర్ రాసి పంపాలని ... పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో డెబ్రిస్ పై ప్రత్యేక ద్రుష్టి పెట్టి ప్రతి రోజు రెండు డివిజన్ ల వారిగా కన్ స్ట్రక్షన్స్ డెబ్రిస్ ను తొలగించాలని ఆదేశించారు. ప్రకటనల బోర్డులు, హోర్డింగ్ లకు సంబంధించిన పన్నులు వసూలు చేయాలని అన్నారు. ఫుట్ పాత్ రోడ్డు ఆక్రమణలు లేకుండా తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి బషిరోద్దిన్,ఏసిపిలు వేణు, శ్రీదర్,టిపిఎస్ తేజస్విని, సంధ్య, టిపిబివోలు సాయి చరణ్, ఖాదర్,నవీన్, సాయికిరణ్, నదియా తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో నెమలి మృతి

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ఇల్లందుల వాడ జనావాసాల్లో నెమలి ప్రత్యక్షం అయింది. వెంటనే వీధి కుక్కలు దాడి చేశాయి. ఇది గమనించిన ఓ పాల వ్యాపారి నెమలిని వీధి కుక్కల బారి నుండి కాపాడి స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు ప్రథమ చికిత్స చేయడానికి ప్రయత్నించగా, అప్పటికే నెమలి మృతి చెందింది. దీంతో మృతి చెందిన నెమలిని అధికారులు పోస్టుమార్టం కు తరలించారు.

## పారమిత స్కూల్‌లో విద్యార్థుల హౌస్‌ల ప్రారంభోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని మంకమ్మతోటలోగల పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హౌస్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డా.ఇ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్ అనే పేర్లతో గ్రూపులుగా విభజించారు. విధ్యార్థులు చేసిన కవాతు, పిరమిడ్స్, సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి విద్యాసంవత్సరం విధ్యార్థులు హౌస్(బృందాలుగా) ఏర్పడి విద్యా విషయాలు, ఆట పాటలు, సాంస్కృతిక అంశాల్లో పోటీపడడం జరుగుతోందని తెలిపారు. తద్వారా విధ్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకుని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రశ్మి, అనూకర్ రావు, టియస్.వి.రమణ, వియుయం ప్రసాద్, హన్మంతరావు, ప్రదానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## రాగంపేట గ్రామంలో అత్యధికంగా ఉపాధిహామీ పనులు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలంలో అత్యధికంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించిన గ్రామంగా రాగంపేట నిలవడం పట్ల తాజీ మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని రాగంపేట గ్రామంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ సంధర్బంగా జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. రాగంపేటలో ఉపాధి కూలీలకు మోడీ ప్రభుత్వం 636 మంది కూలీలకు రూ.33.80 లక్షల రూపాయలు ఆర్థిక సంవత్సరంలో వేతనాలుగా చెల్లించిందని , అందుకు కృషి చేసిన ఉపాధి కూలీలకు, ఉపాధిహామీ సిబ్బందికి గ్రామ మండల స్థాయి అధికారులకు, నాయకులకు అభినందనలు తెలియజేశారు. సామాజిక తనిఖీలో ఆడిటర్లు లేవనెత్తిన అభ్యంతరాలను తక్షణమే పరిష్కరించుకోవాలని గ్రామ కార్యదర్శికి, ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. గ్రామ సభలో రైతులు కోరిన విధంగా కాలువల్లో పూడిక తీయాలని, బాటలు నిర్మించాలని అధికారులను కోరారు. కార్యదర్శి అనిల్‌కుమార్, సామాజిక తనిఖీ సిబ్బంది మహేష్, సంతోష్, గ్రామ పంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది, తనిఖీ బృందం, గ్రామస్తులు బొమ్మరవెన నారాయణ, బొమ్మరవెన లచ్చయ్య, అడిగొప్పుల శంకరయ్య, నగునూరు రాయమల్ల, దీకొండ వెంకటయ్య తదితరులున్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు మృతి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో ఓ ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి విద్యుత్‌స్థంభాన్ని, ప్రహారీ గోడను ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న సుందరగిరి గ్రామానికి చెందిన గిరబోయిన అజయ్(22) అనే యువకుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి తల్లిదండ్రులు చిన్నతనంలోనే మృతిచెందగా నానమ్మ కూలీ పనులు చేస్తూ పెంచింది. సంవత్సరన్నర క్రితం మృతుడు అజయ్ ప్రేమ వివాహం చేసుకోగా బార్య రవళి, ఇద్దరు చిన్నారి కుమార్తెలున్నారు. విషయం తెలుసుకుని ప్రమాదస్థలానికి చేరుకున్న మృతుడి నానమ్మ, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనాస్థలానికి చేరుకున్న చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ తమ సిబ్బందితో కలిసి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ వివరించారు.

# తల్లిపాల వారోత్సవాలు



ప్రజాపక్షం/సారంగాపూర్: తల్లి పాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రసవించిన గంట లోపు బిడ్డకు ముర్రుపాలు అందించాలని అంగన్వాడీ సూపర్ వైజర్ లత అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల, సారంగాపూర్ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడివో చౌడారపు గంగాధర్ మాట్లాడుతూ తల్లిపాలను ఆరు నెలల వరకు బిడ్డకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వహీదుద్దీన్, మెడికల్ ఆఫీసర్ రాధ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు మీనా, నర్సమ్మ, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ భారతి, ఏఎన్‌ఎం అరుణ, ఆశా వర్కర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన సాయి కిషోర్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తెలంగాణ రాష్ట్ర జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని తన నివాసంలో పెద్దపెల్లి జిల్లా జాగృతి నాయకులు కల్వకుంట్ల కవితకు అత్యంత సన్నిహితుడు, సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజు పల్లి గ్రామానికి చెందిన మడ్డి సాయి కిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో జాగృతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకుంట్ల కవితను కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్టు మడ్డి సాయి కిషోర్ తెలిపారు.

## గద్దర్ యాదిలో..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ప్రజాయుద్ధనౌక గద్దర్ పాటలు అజరామం అని,ప్రజాస్ఫూర్తి కలిగిన వ్యక్తి అని మళ్ళీ జీవితకాలంలో అతడు దొరకడని గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు. ఆయన సమజంలో విప్లవ చైతన్యం తెచ్చాడని అని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగగిరి ధర్‌రెడ్డి అన్నారు. గొప్పవాగ్గేయకారుడే కాకుండా విప్లవకవి అని తెలిపారు. ఆ మహనీయునికి కాంగ్రెస్ కార్యాలయంలో నివాళులు అర్పించారు. ఆయన పాట మూగపోయినా అతని పాటలు చిరస్మరనీయంగా ఉన్నాయన్నారు. రాజ్‌కుమార్, చెన్నిబాబు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

ప్రజాపక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండల తహశీల్దార్ కార్యాలయన్ని బుదవారం జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్‌దార్ కార్యాలయం లోని రికార్డులను , రిజీ ష్టర్లను ఆయన పరిశిలించారు . గత నెలలో జరిగిన భూభారతీ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు వాటి పరిష్కారం ,ఆన్లైన్ ఫైలింగ్ గురించి తహసిల్దార్ వసంతను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వీరి వెంట వసంత, గిర్దావర్ తిరుపతి ,రాణి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## నేడు కరెంట్ బంద్

ప్రజాపక్షం/మల్యాల: మల్యాల మండల కేంద్రంలో 11 కేవి విద్యుత్ ఫీడర్ నందు చెట్ల కొమ్మలు తొలగించే పని కోసం గురువారం ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎఇ దయానంద్ బుదవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో గృహ వినియోగదారులకు, వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## బిడ్డకు తల్లిపాలు ఖర్చు, ఖరీదు, కొలత లేనివి



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలో జగిత్యాల మండలంలోని లింగంపేట కుమ్మరి సంఘంలో సిడిపిఓ మమత ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం బాగంగా ఆరు నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన, అక్షరాభ్యాసము గర్భిణీలకు, సీమంతము, గృహ సందర్శనలు వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంటలోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు తల్లిపాలు ఖర్చు, ఖరీదు, కొలత లేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్ట్ సూపర్వైజర్ నిర్మల, అంగన్వాడి టీచర్లులు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్‌లు అమలుపై నిరాహార దీక్ష




ప్రజాపక్షం/కొడిమ్యాల: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ట్రస్ట్ అవర్ జగన్మాత శంకర్ మల్లన్న ట్రస్టు ఫౌండర్ సామాజిక కార్యకర్త బింగి మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో బల్ల అంజన్న సలావుద్దీన్, మచ్చ రాజు, బోగ రాకేష్‌లతో పాటుగా పలువురు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కొరకు ఒక్కరోజు బీసీ నిరాహార దీక్ష చేపట్టారు ఈ దీక్షకు పార్టీలకు కులమతాలకు అతీతంగా కొడిమ్యాల మండల కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి మిగతా అన్ని పార్టీల నుండి దీక్షకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏం సివైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్లు మాట్లాడుతూ కేవలం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు మాత్రమే సమన్యాయం జరుగుతుందని, సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టారని, అలాగే రిజర్వేషన్లు అమలుకు దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం ప్రకటిస్తున్నామన్నరు.

## బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల జలంధర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా పని ,చేయాలని మన గ్రామ అభివృద్ధి మన చేతిలో ఉందని గ్రామానికి శాశ్వత అభివృద్ధి కావాలంటే జెడ్పిటిసి ,ఎంపీటీసీ ,సర్పంచ్ పదవుల్లో టిఆర్ఎస్ అభ్యర్థులే గెలవాలని మన గ్రామంలో ఇచ్చిన నిధులను మనం చేసిన అభివృద్ధిని చూపిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సకాలంలో రైతుబంధు ,రైతు బీమా ,24 గంటల వ్యవసాయ కరెంట్ ,చెరువుల నిండా నిండుకుండగా నీళ్లు ,దళిత బంధు ,చెక్ డ్యాములు ,పల్లె పకృతి వనాలు ,స్మశాన వాటికలు ,సిసి రోడ్లు ,డ్రైనేజీలు తాగునీటి కోసం మిషన్ భగీరథ పథకాలు విజయవంతంగా పూర్తి అయినాయి .కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాల లో అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కాలక్షేపం చేస్తుందని అన్నారు .ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో మన గ్రామాభివృద్ధికి రైతుల సంక్షేమానికి యువత భవిష్యత్తుకు మళ్లీ బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థులను గెలిపించి మన గ్రామాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకెళ్లండి అని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ,మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య ,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,గందె వెంకట మాధవరావు , నేరెళ్ల గంగారెడ్డి ,కాంపల్లి హన్మాండ్లు,నల్ల శ్యామ్ ,ఆవారి చందు ,చెవుల రవీందర్ ,కలకోట సత్యం ,బోయపోతు గంగాధర్ ,కూన రాజేందర్ ,సత్తన్న ,చింతపండు రాజన్న ,గోవిందుల జలపతి మండల టిఆర్ఎస్ నాయకులు ,గ్రామ టిఆర్ఎస్ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : యోగాతోనే మానసిక ఒత్తిడి దూరం చేసుకోవాలని ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాలలో మంగళవారం యోగ మూడు రోజుల శిక్షణ తరగతులు ముగించారు.ఏటా మూడు రోజులు యోగ పట్ల శిక్షణ ఇస్తామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఒత్తిడి, టెన్షన్, భయందోళన లో ఉన్నప్పుడు యోగా చక్కటి మార్గమని అన్నారు. యోగాతో ఒత్తిడిని నిర్మూలించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు ధైర్యంగా ఉండాలన్నారు. మానసిక ఉల్లాసంంతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. కార్యక్రమంలో గణేష్, గంగాధర్, అద్యాపకులు మాదాసు చంద్రమౌళి, సత్యనారయణ, భూమక్క, కవిత, శ్రీనివాస్, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదిక్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లి గ్రామంలో కొండాపూర్ వాసి నర్రవుల కొమురయ్య తన గుడిసెలో అక్రమ రేషన్ బియ్యం ఉందన్న సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు వలపన్ని పట్టుకుని విచారించామని మీడియాతో తెలిపారు.దాదాపుగా పదిక్వింటాళ్ళ బియ్యం ఉందని ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపారు.పదివేల విలువ చేసే బియ్యం సంయుక్తంగా దాడులు నిర్వహించామన్నారు.కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని చెప్పారు.

## సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు యూనిఫాం పంపిణీ చేసిన యాజమాన్యం

ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ సెక్టార్ టూ నందు పని చేస్తున్న ఉద్యోగులకు సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు బుధవారం యూనిఫాం డ్రెస్ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ డి.జి.ఎం వర ప్రసాద్ మరియు గుర్తింపు సంఘం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ యూనిఫాంని తప్పనిసరిగా ధరించి విధులకు హాజరు కావాలని, క్రమశిక్షణ తో విధులు నిర్వహిస్తూ సివిల్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తేవాలని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్.ఇ.వసంత్ కుమార్, సూపర్వైజర్ యుగంధర్ రెడ్డి, సూపరింటెండెంట్ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ పూజారి శ్రీనివాస్ , ఏఐటియుసి నాయకులు బిట్టి వెంకటేశ్వర్లు ,అటికేటి రాజు, మేకల లింగయ్య, సమ్మయ్య, నవీన్, మహేష్, మల్చూర్, దోరగండ్ల మల్లయ్య ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి గట్టయ్యకు ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/పెద్దపల్లి: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మాజీ అధ్యక్షులు వై గట్టయ్య కు ఆర్జీ త్రీ ఏరియా లో పని చేసి పదవి విరమణ చెందిన ఏఐటియుసి కార్యకర్త ఒకరు ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు ద్వారా పది వేల రూపాయలు ఆరోగ్యం బాగా లేనందున హాస్పిటల్ ఖర్చుల కోసం మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గట్టయ్య తనకు ఆర్థిక సహాయం చేసిన కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సిపిఐ రామగిరి మండల కార్యదర్శి జూపాక రాంచందర్, ఏఐటియుసి ఆర్జీ త్రీ నాయకులు మొండయ్య తో పాటు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యాదర్శి కి ఘన సన్మానం

ప్రజాపక్షం/సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలో కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లి ప్రస్తుతం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న హరిబాబు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డిపార్ట్మెంట్ అఫ్ బిజినెస్సెస్ మానేజ్మెంట్ పీహెచ్డీ పట్టాపొందిన సందర్భంగా సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ అద్యక్షులు చిలుక సతీష్, మాజీ ఎంపీటీసీ మండల రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొగరాయి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కిరణ్, లోతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం సిఈఇ తల్లి మృతి

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్న దాసరి ప్రసాద్ గౌడ్ తల్లి శశిరేఖ అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందింది. కాగా మృతురాలి స్వగ్రామం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా సహకార సంఘం చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తోపాటు వివిధ పార్టీల నాయకులు, అధికారుల తో పాటు పాల్గొని మృతురాలికి నివాళులర్పించి మృతురాలి బంధువులను ఓదార్చారు.

# జయశంకర్ గొప్ప పోరాట యోధుడు

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** తెలంగాణ జాతిపిత జయశంకర్ గొప్ప పోరాట యోధుడు అని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ పేర్కొన్నారు .ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ తన జీవితాన్నే తెలంగాణ ఉద్యమానికి దార పోసిన గొప్ప మహనీయుడు జయశంకర్ ,స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించి తెలంగాణ పరితపించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు అసమానతలను ఎత్తిచూపుతూ



తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటి వెలిగించిన గొప్ప మేధావి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్కొత్తపల్లి జయశంకర్ గారని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,ఏఎంసి డైరెక్టర్ రాజయ్య ,మార్కెట్ కార్యాలయ సిబ్బంది సురేందర్ ,చందు ,హైమద్ ,సలీం ,సంజయ్ పాల్గొన్నారు.

## మందకృష్ణను సన్మానించిన ఎఎంసి చైర్మన్



**ప్రజాపక్షం / ధర్మపురి :** ఓ కార్యక్రమం నిమిత్తం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి వచ్చిన ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ ను బుధవారం ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మ ణ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మందకృష్ణ మాదిగ సన్నిహితులైన చిలుముల లక్ష్మ ణ్ సతీమణీ లావణ్య ధర్మపురి మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా ఇటీవల నియామకం జరగగా, ఈ సందర్భంగా మందకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మపురిలో రోబోటిక్స్ శిక్షణ ప్రారంభం

**ప్రజాపక్షం/ధర్మపురి:** ధర్మపురిలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినిలకు రోబోటిక్స్‌పై శిక్షణ తరగతులను ప్రారంభించారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు సోహం అకాడెమి ఆఫ్ హ్యుమన్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌స్ట్రక్టర్స్, సంతోష్ రోబోటిక్స్ ఆఫ్ ఆకాడెమిక్స్(రియా) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 20252026 విద్యాసంవత్సరానికి జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలలకు చెందిన 7,8,9 తరగతులకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారని అన్నారు. పాఠశాలల్లో రోబోటిక్స్ శిక్షణ తరగతులు విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా విద్యాధికారి రాము, జిల్లా విజ్ఞానాధికారి రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, తదితరులు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

## గోధూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామంలోని అంగన్వాడీ నాలుగవ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు ముర్రుపాలు ప్రాముఖ్యతను తల్లిపాలలో ఉండే పోషకాలను తెలియజేస్తూ అప్పుడే జన్మించిన శిశువులకు మొదటిసారి వచ్చే తల్లిపాలు ముర్రుపాలు శిశువులకు అమృతంతో సమానమని అందులో ఉండే పోషకాల ద్వారా శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త భూరం ఈశ్వరీ, భాగ్యవతి, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్త విజయ, త్రివేణి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా అనునిత్యం ఆలోచిస్తూ రాష్ట్రం సిద్ధిస్తే ప్రజల బతుకులు బాగుపడతాయని ఉద్యమమే ఊపిరిగా భావించిన ప్రొఫెసర్ జయశంకర్ నేటి సమాజానికి ఆదర్శమని పలువురు అధికారులు, నాయకులు పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు గ్రామాలలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటేనే రాష్ట్ర ప్రజల బ్రతుకులు బాగుపడతాయని అనునిత్యం కెసిఆర్ ను వెన్నంటి ప్రోత్సహిస్తూ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జూపల్లి సందీప్ రావు, పాల రామారావు, గుణపతి, బోయిని రాజ మల్లయ్య, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, గరిగంటి కుమార్ బాబు, సుర శ్యాం, రాజు, బాబురావు, మైలారం నారాయణ, గుర్రాల శ్రీనివాస్, అరుణ్ లతో పాటు ఇతర నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు పచ్చ జెండా



**ప్రజాపక్షం/కొడిమ్యాలః** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ, నమిలిగొండ, తుర్కాశినగర్ గ్రామాలలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గత 16 నెలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డ జీవన్‌రెడ్డి , ప్యాక్స్ చైర్మన్ బండ రవీంధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నర్సయ్య, రాజేంధర్, సయ్యద్ అబ్దుల్లా, నాయకులు మ్యాకల మల్లేశం, మహేష్, శోభన్, సయ్యద్‌హుస్సేన్, నాగరాజు, గంగుల మల్లేశం, మల్లారెడ్డి పాశపు కిషన్‌రెడ్డి, రాజమల్లు, నవీన్, గోల్కొండ రాజు, నాగార్జున, తోకల శ్రవణ్, రమణరెడ్డి, విజయ్, మ్యాక శ్రీకాంత్, రామిడి శేఖర్, గంగయ్య , మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజన బిల్లులు యుకుబేర్ నుండి వినహాయించాలి



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు, పాఠశాలలకు ఉచిత గ్యాస్ చేయాలని. కోత్త మెనూకి అనుగునణంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అదనపు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తు, (సిఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు కార్యదర్శి ముత్యాల గౌరమ్మ, ఇందూరి సులోచన , ఆగస్టు 6న చలో హైదారాబాద్ విద్యాశాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమానికి పాల్గోనేందుకు వెళ్తున్న (సిఐటియు )మధ్యాహ్నం భోజనం 200 మంది కార్మికులను కోరుట్ల, మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం , మల్లాపూర్, పోలీసులు ముందస్తు ఆరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరిలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు 5 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందిగా మారిన పరిస్థితి , కోడిగుడ్ల 10 నెలలు బిల్లులు, వంట బిల్లులు చెల్లించక, పైగా మూడు కోడిగుడ్లు పెట్టాలని పాఠశాలలో ఉపాధ్యాయులు ఓత్తిడి చేస్తున్నారు. 10 నెలల నుండి జీతాలు రాక కార్మికులకు అప్పులు చేయాల్సి వస్తుంది. మేము రాష్ట్ర ప్రభుత్వానికి రాసి పంపామని యుకుబేర్ లో మీ బిల్లులు ఉన్నాయి మాకు సంబంధం లేదని అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సక్రమంగా సాగాలంటే బకాయిలు, వేతనాలు, తక్షణమే చెల్లించి యుకుబేర్ నుండి వినహాయించి గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. భోజన నిర్వహణకు కట్టెల పొయ్యి వాడోద్దని గ్యాస్ సౌకర్యం ఉండాలని అధికారులు పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఒకపక్క ప్రభత్వం స్టవ్ల మాత్రమే మేము ఇస్తాము సిలిండర్ కార్మికులు కొనుక్కోవాలని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్ పల్లి , ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గోన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి , ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి ఆద్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో, ప్రత్యేక రాష్ట్రసాధనలో వారి పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరె రమేష్ రెడడి, మండల అద్యక్షుడు రావుల రాజాబాబు, రాజీరు, రాజయ్య, సమ్మిరెడ్డి, మల్లారెడ్డి, వైకుంఠం, సారయ్య, బూమ్‌రెడ్డి, చిరంజీవి తదితరులున్నారు.

### వీర్నపల్లిలో

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ 91వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణ ప్రాంతం అన్యాయానికి గురైన విషయాన్ని తెలంగాణ ప్రజలకు తెలియజెప్పి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిన గొప్ప సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందే తాను చనిపోయినా, భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విశ్వ విద్యాలయానికి జయశంకర్ పేరు పెట్టి, తెలంగాణ ప్రభుత్వం ఆయనకు ఘన నివాళి అందించిందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### వేములవాడలో

**ప్రజా పక్షం/ వేములవాడ:** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ మండల ఎంపీడీవో శ్రీనివాస చారి హాజరయ్యారు. మలి దశ ఉద్యమానికి దిక్సూచిగా తెలంగాణ జన హృదయాల్లో నిలిచిన ఆయన రాష్ట్ర సాధనకు కోసం చేసిన త్యాగం మరువలేనిది. సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ప్రస్తుత హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేటలో 1934 ఆగస్టు 6న జన్మించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేష్, గ్రామస్తులు చిలుక ప్రభాకర్,పసుల లక్ష్మీ రాజ్యం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గొల్లపల్లిలో

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** తెలంగాణ జాతిపిత జయశంకర్ గొప్ప పోరాట యోధుడు అని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ పేర్కొన్నారు .ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ తన జీవితాన్నే తెలంగాణ ఉద్యమానికి దార పోసిన గొప్ప మహనీయుడు జయశంకర్ ,స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించి తెలంగాణ పరితపించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు అసమానతలను ఎత్తిచూపుతూ తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటి వెలిగించిన గొప్ప మేధావి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్కొత్తపల్లి జయశంకర్ గారని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,ఏఎంసి డైరెక్టర్ రాజయ్య ,మార్కెట్ కార్యాలయ సిబ్బంది సురేందర్ ,చందు ,హైమద్ ,సలీం ,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్‌పి 1 గనికి అభినందనలు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఎస్ఆర్‌పి 1 గని జూలై నెలలో 100 శాతం ఉత్పత్తి సాధించిందని జిఎం ఎం. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం గనికి స్వయంగా వెళ్లిన ఆయన, ఉద్యోగులు, అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పూర్తి లక్ష్యాన్ని సాధించిన గనుల్లో ఎస్ఆర్‌పి 1 ముందంజలో ఉందని, రక్షణతో కూడిన ఉత్పత్తే మా లక్ష్యమని, ఆగస్టులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేయాలని, రక్షణ ఎల్లప్పుడూ ప్రథమమే అని పిలుపునిచ్చారు. గనిలో పనిచేస్తున్న సిబ్బంది ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తే లక్ష్యసాధన సులభమవుతుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదా, ఎస్ఆర్‌పి 1, 3, 3ఎ గ్రూప్ గనుల ఏజెంట్ రవికుమార్, గని మేనేజర్ ఆత్మారాం సాహిని, రక్షణాధికారి మురుము, ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి ఎం. కొమురయ్య, పిట్ కార్యదర్శి రాజయ్య పాల్గొన్నారు.

## అనర్హులకే అవార్డులు..?

### అర్హతల వివరాలు వెల్లడి చేయండి: రేంజ్ అధికారికి వినతి

ప్రజాపక్షం/సిర్పూర్(టి) : అటవీ పరిరక్షణ కోసం అందజేస్తున్న అవార్డులు, నగదు బహుమతులు అనర్హులకు మంజూరు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయని, దీనిపై విచారణ జరిపి అర్హతల వివరాలు వెల్లడించాలని సిర్పూర్(టి) అటవీ రేంజ్ అధికారిని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. బుధవారం మాజీ ఎంపిటిసి దుర్గం విక్రమ్, మాజీ సర్పంచ్ ఖిజార్ హుసేన్, మాజీ వార్డు సభ్యురాలు ఇఫ్ఫాత్ హుసేన్ లు కలిసి రేంజ్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ అటవీ పరిరక్షణ కోసం నిజంగా కృషిచేసిన వారికి కాకుండా, సంబంధం లేని వ్యక్తులకు అవార్డులు ఇచ్చారని సమాచారం అందింది. ఏ మేరకు అర్హతలు పాటించారో వివరాలు బహిర్గతం చేయాలి అని అన్నారు. అధికారుల నుంచి స్పందన రానట్లయితే పైస్థాయి అధికారులను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## తల్లిపాలు శిశువుకు సంజీవని

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు అవసరం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పేర్కొన్నారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని శాంతి కాలనీ, ఓల్డ్ కాలనీ 2, 3, సి కోటర్, టాకీస్ ఏరియా కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన అమృతంతో సమానం. ప్రతి తల్లి తన బిడ్డకు పాలు పట్టడం బాధ్యతగా భావించాలి. తల్లిపాలను తొలిదినం నుంచే తాగించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదగగలదు. అమ్మ పాలు శిశువులకు సంజీవని లాంటివి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, ఫాతిమా, లత, లక్ష్మీ పద్మజ, అరుణ, వాణి, శ్రీదేవి, ఎఎన్ఎం ఉమా మహేశ్వరి, ఆశ వర్కర్లు సమీన, అనిత పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలో ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం కుంభకోణాలకు వేదికగా మార్చింది. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి డ్రామా ఆడుతున్నాయి. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణే శరణ్యం అని అన్నారు. తూర్పు ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేస్తూ ప్రాణహిత ప్రాజెక్టును కాళేశ్వరంకు తరలించారని, కొత్త డిపిఆర్ రూపొందించి కేంద్రానికి పంపిస్తే నిధులు మంజూరుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపి గోడం నగేశ్ మాట్లాడుతూ జిఒ నెం.49 పై కాంగ్రెస్ నాయకులు అర్థం లేని విమర్శలు చేస్తున్నారు. ఈ జిఒ ప్రతిపాదన 2014లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని స్పష్టం చేశారు. ఎన్నికల లబ్ది కోసమే ప్రస్తుత ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపిందని తెలిపారు. వెంటనే జిఒ నెం.49ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎంపి వెంకటేష్‌నేత, జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, డా. కొత్తపల్లి శ్రీనివాస్, కొంగ సత్యనారాయణ, గొల్లపల్లి వీరభద్ర చారి, అరుణ్ లోయ పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్‌పై బిజెపి స్పష్టత ఇవ్వాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి వనం సత్యనారాయణ

ప్రజాపక్షం/మంచిర్యాల : బిసి రిజర్వేషన్స్‌పై బిజెపి తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని, బిజెపి వైఖరి తెల్పిచెప్పాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి వనం సత్యనారాయణ అన్నారు. బుధవారం మంచిర్యాలలోని బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులు బిసి రిజర్వేషన్‌పై తలో మాట, తలో వైఖరి ప్రకటిస్తున్నారని, ఒక ఎంపి మంత్రి పదవుల్లో బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని, అదే పార్టీకి చెందిన రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్ 9లో చేర్చడం సాధ్యం కాదని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మరో కేంద్ర మంత్రి ముస్లింలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారని, క్రమశిక్షణ గల పార్టీగా చెప్పుకునే బిజెపిలో ఇంత విభిన్న వ్యాఖ్యలు ఎలా సమంజసమ ? అని ప్రశ్నించారు. తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను పాటించకుండా ఎన్నికలు నిర్వహించడం సరికాదని, గతంలో నల్ల చట్టాల అంశంలో మోడీ ప్రభుత్వం మడమ తిప్పినట్లు, బిసి కుల గణన విషయంలో 11 ఏళ్ల తప్పించుకుని చివరికి ఆర్డినెన్స్ తీసుకురావాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా షెడ్యూల్ 9లో చేర్చకుండా తప్పించుకోవాలనుకుంటే ప్రజలు మన్నించరని, బిజెపి బిసిల పట్ల ఉన్న అసలైన వైఖరిని దేశ ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి అని హితవు పలికారు.

# డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

### పిల్లల భద్రత బాధ్యతగా భావించాలి: ఎసిపి వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : విద్యార్థుల రక్షణను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని వాహన డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం సింగరేణి విటిసి ట్రైనింగ్ హాల్‌లో శ్రీరాంపూర్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల స్కూల్ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ప్రతి బస్సులో హెల్పర్ తప్పనిసరిగా ఉండాలి. ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ వినియోగం వంటి నిర్లక్ష్యాలు ప్రమాదాలకు దారి తీస్తాయి. పిల్లల భవిష్యత్తు డ్రైవర్ల చేతుల్లోనే ఉంది అనే విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు. అనంతరం సిఐ వేణు చందర్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి వాహనానికి సంబంధించి పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మేకల సంతోష్, లక్ష్మీ ప్రసన్న, పోలీసు సిబ్బంది, పలు విద్యా సంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎంపిడిఒ



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్త సార్సాల ను బుధవారం ఎంపిడిఒ కోట ప్రసాద్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్‌తో కలిసి సందర్శించారు. పాఠశాలలోని నీటి మోటర్‌ను గతంలో మన ఊరు మన బడి కాంట్రాక్టర్ తిరుపతి తీసుకెళ్లగా తిరుపతితో మాట్లాడంతో ప్రధానోపాధ్యాయుడికి మోటర్‌ను అప్పగించేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులను, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో పారిశుధ్య లోపం లేకుండా పగడ్బందీగా పనులు చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాస్పల్లి మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎంపిడిఒ వెంట ఎంఇఒ వాసాల ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, ఏపిఒ చంద్రశేఖర్, కార్యదర్శి భాగ్యలక్ష్మి ఉన్నారు.



## ముర్రిపాలే తొలి ఆహారం

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రిపాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు పంచాయతీ కార్యదర్శి హరీష్. బుధవారం గుండి గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముర్రిపాల్లో అధిక పోషకాలు ఉండేలా ప్రకృతి కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కవిత, అంగన్వాడి టీచర్లు పద్మ, పెంటుబాయి, విజయలక్ష్మి, ఎఎన్ఎం సంగీత, ఆశావర్కర్ దేవి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : విధులకు గైర్హాజరై ఉండే ఉద్యోగులపై చైతన్యం కల్పించేందుకు ఎస్ఆర్‌పి 3, 3ఎ గనిలో బుధవారం ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియా గ్రూప్ ఆఫ్ మైన్స్ ఏజెంట్ జి. రవికుమార్ ఆధ్వర్యంలో గైర్హాజరు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో మేనేజర్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. గైర్హాజరుకు కారణాలు తెలుసుకొని, హాజరులో నిర్లక్ష్యం వలన ఏర్పడే ఆర్థిక నష్టాలు వివరించారు. ఉద్యోగులు హాజరును మెరుగు పరచుకోవాలని సూచించారు. అలాగే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సందర్భంలో యాజమాన్యం తీసుకునే క్రమశిక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. మొత్తం 30 మంది గైర్హాజరు ఉద్యోగుల కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ సిహెచ్. వెంకట్రావు, వెల్ఫేర్ ఆఫీసర్ జి. వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ టి. క్రాంతికుమార్, గుర్తింపు కార్మిక సంఘం పిట్ సెక్రటరీ ఎ. మురళిచౌదరి పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి ఔషధం



ప్రజాపక్షం/తాండూర్ : పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం శిశువు ఆరోగ్యానికి అత్యంత అవసరమని సిడిపిఒ స్వరూపరాణి అన్నారు. తాండూరు మండలంలోని మాదారం సెక్టార్ రాజీవ్‌నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జననం తర్వాత మొదటి ముర్రిపాలు బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఎంపిడిఒ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల సేవలను గర్భిణీలు, తల్లులు, కిషోర బాలికలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్.రమాదేవి, అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## సేవాస్ఫూర్తితో వృద్ధులకు క్షవరాలు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : వృత్తి కంటే మానవత్వమే పెద్దదని నిరూపిస్తూ శ్రీరాంపూర్‌లోని వృద్ధాశ్రమంలో నాయి బ్రాహ్మణులు వినూత్న సేవకార్యక్రమం నిర్వహించారు. బుధవారం సాయి దృష్టి అంధుల పాఠశాల, వృద్ధాశ్రమంలోని 9 మంది వృద్ధులకు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, మండల సంఘం ఉపాధ్యక్షుడు కళ్యాణం లక్ష్మణ్ స్వయంగా కటింగ్, గడ్డం చేశారు. అనంతరం వారికి పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వృత్తిరీత్యా అనేక మందికి క్షవరాలు చేస్తాం. కానీ ఈరోజు చేసిన సేవ మాకు ఎంతో తృప్తినిచ్చింది.

## అటవీ భూమిలో అక్రమ సేద్యం..

### ఇద్దరి బైండోవర్

**ప్రజాపక్షం/కుంటాల :** కుంటాల మండలంలోని ఓల పంచాయతీ అనుబంధ గ్రామం రాజపూర్‌లో అటవీ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్న ఇద్దరిని బుధవారం తహసీల్దార్ కమల్ సింగ్ ఎదుట బైండో వర్ చేసినట్లు బైంసా ఎఫ్ ఆర్ ఓ రాథోడ్ రమేష్ తెలిపారు. గ్రామానికి చెందిన రాథోడ్ రాము, పవార్ సేవక్‌లు ఫారెస్ట్ భూమిలో చెట్లను నరికి వేశారు. గతంలో అదికారులు సదరు వ్యక్తులకు నోటీసులు జారీ చేశారు. అటవీ అధికారుల నోటీసులను బేఖాతరు చేస్తూ ఇటీవల అటవీ భూమిని చదును చేసి పత్తి పంట సాగు చేశారు. పశువుల, గొర్రెలు, మేకల కాపరులు పశుగ్రాసం లభించడం లేదని అటవీ అధికారులకు పిర్యాదు చేసారు.అక్రమంగా సాగు చేస్తున్న భూమిని పరిశీలించిన అటవీ అధికారులు ఫారెస్ట్ భూమిని స్వాధీనం చేసుకున్నారు. అటవీ భూమిని అక్రమిస్తే రూ.లక్ష జరిమానా, ఏడాది జైలు శిక్ష ఉంటుందని, అటవీ సమీప గ్రామాల ప్రజలు గమనించి సహకరించాలని డీఆర్ఓ రేష్మ, బీట్ అధికారిణి హరిలతలు సూచించారు.

## సేవాదళ్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/ముధోల్ :** కాంగ్రెస్ పార్టీ ముధోల్ మండల సేవాదళ్ అధ్యక్షుడిగా నియమింపబడ్డ కంకాపూరం అనిల్‌ను ముధోల్ మండల అధ్యోక్షుడు రావుల గంగా రెడ్డి బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ఆదేశాలను పాటిస్తూ దిశానిర్దేశంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోరకు అహర్నిశలు కృషి చేసే బాధ్యతలను అప్పగించిందని గుర్తుచేశారు. పార్టీ అభివృద్ధికి పాటుపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని హామీనిచ్చారు. మండల సేవాదళ్ అధ్యక్షుడిగా నియామకమైందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల యువ కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ జ్యోతి ప్రియదర్శిని కన్నుమూత



**ప్రజాపక్షం/ నెన్నెల/ బెల్లంపల్లి :** నెన్నెల తహసీల్దార్ జ్యోతి ప్రియదర్శిని బుధవారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కొద్ది రోజులుగా స్వల్ప అస్వస్థతతో ఉన్న ఆమె, నస్పూర్‌లోని తన నివాసంలో గుండెపోటుకు గురయ్యారు. తక్షణమే ఆసుపత్రికి తరలించినా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. జగిత్యాల జిల్లా నివాసితురాలైన జ్యోతి ప్రియదర్శిని, గతంలో బెల్లంపల్లి ఆర్‌డిఒ కార్యాలయంలో కార్యనిర్వాహక అధికారిగా విధులు నిర్వహించారు. ఇటీవల పదోన్నతి పొందిన ఆమె, జూలై 9న నెన్నెల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రజలకు చేరువైన అధికారిణిగా గుర్తింపు పొందారు. నిబంధనలపై దృష్టి, ప్రజాప్రయోజనాలపై నిబద్ధతతో ఉన్న ఆమె మృతిపై విషాదం నెలకొంది.

## జిల్లాలో నారీశక్తి కార్యక్రమం.. మహిళల రక్షణే లక్ష్యం..




**ప్రజాపక్షం/నిర్మల్ :** మహిళల రక్షణ,భద్రత లక్ష్యంగా నిర్మల్ జిల్లా పోలీసులు చేపట్టిన నారిశక్తి కార్యక్రమం ప్రతి బుధవారం మరింత ప్రభావవంతంగా కొనసాగుతొంది. జిల్లా ఎస్పీ జానకి షర్మిల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా, మహిళా పోలీసు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, వచ్చిన డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి బాధితులకు సహాయం అందిస్తున్నారు. అంతేకాకుండా, మహిళా పోలీసులు వివిధ గ్రామాలను సందర్శించి ప్రజలకు, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

**ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన..**

ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రజలకు ట్రాఫిక్ నియమాల గురించి, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాల గురించి, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి వాటి వల్ల జరిగే దుష్పరిణామాల గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. దీనితో పాటు విలేజ్ పోలీసింగ్‌లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తూ,కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణ వంటి వాటిపై ప్రజలను చైతన్యపరిచారు.

**వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు..**

నారిశక్తిలో భాగంగా మహిళా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంపై జిల్లా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.మహిళా పోలీస్ సిబ్బంది సైతం ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

## సరస్వతి కాలువ ద్వారా నీటి విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ :** శ్రీరామ్‌సాగర్ జలాశయం నుండి సరస్వతి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు, చీఫ్ ఇంజనీర్(ఈఎన్సీ జనరల్) అంజద్ హుస్సేన్‌ను బుధవారం హైదరాబాద్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ రూరల్, సోన్, లక్ష్మణచందా, మామడ మండలాలకు సరస్వతి కాలువ ఒక పరప్రదాయని అని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో నీటిని విడుదల చేస్తే రైతులు పంటలు సాగు చేసుకోవడానికి వీలవుతుందని, చెరువులు నిండి సాగుకు అనుకూలంగా మారుతుందని వివరించారు. దీనిపై స్పందించిన చీఫ్ ఇంజనీర్ అంజర్ హుస్సేన్, గురువారం నుండి వారబందీ పద్ధతిలో రోజుకు 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారు. రైతులకు ఈ నిర్ణయంపై శ్రీహరిరావు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా, నియోజకవర్గ రైతులు ఈ సాగునీటిని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ అధికారులు సూచించిన పంటను సాగు చేయాలని ఆయన కోరారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం..



**ప్రజాపక్షం/ముధోల్ :** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తమని ముధోల్ మండల బీజేపీ నాయకులు పలువురు అన్నారు.బుధవారం ముధోల్ మండల కేంద్రానికి చెందిన కోట్ల భోజవ్వ నారాయణ కి 45 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధితో పాటు సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న శాసనసభ్యులు పవార్ రామారావ్ పటేల్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ సుదర్శన్, నాయకులు తాటివార్ రమేష్, దేవోజీ భూమేష్, బత్తినోళ్ల సాయినాథ్, మోహన్ యాదవ్, మైత్రి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలపై బిజెపి దృష్టి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమర్థంగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం తాతియా గార్డెన్‌లో నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుంది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ తమ కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పి, ఇప్పుడు 32 శాతం మాత్రమే ఇస్తామని, మిగతా 10 శాతం ముస్లింలకు కేటాయిస్తామన్నది ఓబిసిలను మోసం చేస్తుందన్నారు. అసలు కాంగ్రెస్‌కి బిసిలపై ప్రేమే లేదని, అందుకే రాష్ట్రపతి, ప్రధాని సమయం ఇవ్వడం లేదని బురద జల్లే ప్రయత్నం చేస్తోంది అన్నారు. సిర్పూర్ ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ జిఒ నెం.49 రద్దు కోసం ప్రాణాలను పణంగా పెట్టి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, మాజీ ఎంపి వెంకటేష్ నేత, మాజీ జిల్లా అధ్యక్షుడు డా.కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, కోట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, వీరభద్ర చారి, మాజీ జెడ్‌పిటిసి అరిగేలా నాగేశ్వర రావు, బోనగిరి సతీష్, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



## చదువుతోనే సమాజాభివృద్ధి

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్

**ప్రజాపక్షం/కుంటాల :** ప్రతి ఒక్కరు చదువు కున్నప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. కుంటాల మండల కేంద్రంలో బుధవారం గల మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థులు కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంటాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా కల్చరల్ ఫెస్టివల్ చదువుతోనే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు బాల్యం నుంచే దేశ భక్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే గాసాహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కమల్ సింగ్, ప్రిన్సిపల్ రాజు, పోషకుల సంఘం అధ్యక్షురాలు సురేఖ, స్థానిక నాయకులు నవీన్, రమేష్ గౌడ్, తాటి శివ, కళ్యాణి గజేందర్, గంగయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు తాళం వేసి నిరసన

**ప్రజాపక్షం/బైంసా :** కుభీర్ మండలం సాంగ్వి గ్రామంలో టీచర్లు లేక విద్యార్థులకు చదువు ఎవరు చెబుతారంటూ విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారు. పాఠాలు బోధించేందుకు హెడ్ మాస్టర్ తప్ప ఒక్క టీచరు లేరన్నారు. మీటింగ్లలో పేరుతో ఉపాధ్యాయుడు వెళితే విద్యార్థులు గ్రామంలో స్కూలు వదిలేసి తిరుగుతున్నారని వాపోతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేక తమ పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే ఉపాధ్యాయులను నియమించి విదాయ భోధన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న మండల విద్యాధికారి అక్కడికి చేరుకొని సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో ఆందోళన విరమించారు.

## తల్లిపాలే బిడ్డకు పోషకాహారం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని వడూరు గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు శ్రీమంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను గర్భిణులకు వివరించడం జరిగింది. పుట్టిన బిడ్డకు సంపూర్ణ పోషకాహారం లభించాలంటే తల్లిపాలే ఇవ్వాలని, డబ్బాపాలతో బిడ్డ ఆరోగ్యానికి క్షేమకరం కాదని అవగాహన కల్పించారు. తల్లిపాలతో రోగనిరోధక శక్తి జ్ఞాపక శక్తి, జీర్ణక్రియ మానసిక స్థితి ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, రమా, గంగామణి, మమతా, అనసూయ, ఏఎన్ఎం, సంగీత, పుష్ప, ఆశా కార్యకర్తలు, తల్లులు గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ముధోల్ :** జననేత ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి 71వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు,నాయకులు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడని ఆయన్ను కొనియాడారు. గత 2 పర్యాయాలు ముధోల్ ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, మాజీ జడ్పీటీసీ సురేందర రెడ్డి,మాజీ ఎంపీటీసీలు పోతన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇజాజోద్దీన్, సయ్యద్ ఖలీద్, పటేల్, రామ్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఆయన గతంలో ఆదిలాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రెవెన్యూ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. ఇంటినంబర్లు, అసైన్‌మెంట్‌లలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అనంతరం ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్ కమీషనర్ సస్పెండ్ తీవ్ర చర్చ జరుగుతోంది.

# కడుపునొప్పి భరించలేక వృద్ధురాలి ఆత్మహత్య

## ధూపల్లి గ్రామంలో విషాదం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని ధూపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పోతరాజు చిన్న గంగామణి(57) అనే వృద్ధురాలు తీవ్రమైన కడుపునొప్పిని భరించలేక తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గత ఐదు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతున్న వృద్ధురాలు జీవితంపై విరక్తి చెంది ఈ దారుణానికి పాల్పడింది. గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న గంగామణి, ఈ నెల 3న తన ఇంట్లో ఉరి వేసుకుంది. ఆమె ఇంటో నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన కూతురు దేవ గంగామణి, వెళ్లి చూడగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఇంట్లోని దూలం రాడ్‌కు తన చీరతో ఉరివేసుకొని గంగామణి కనిపించింది. కూతురు దేవ గంగామణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.చంద్ర మోహన్ తెలిపారు.

# అదుపు తప్పి చెట్టును ఢీకొన్న లిక్కర్ వ్యాన్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఓ లిక్కర్ వ్యాన్ అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ఘటన ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మద్యం డిపో నుంచి మద్యం బాటిళ్ల లోడ్ తో వెళ్తున్న ఏపీ 36వి7103నంబర్ గల టాటా వాహనం ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారం వద్ద అదుపు తప్పి ఒక్కసారిగా రోడ్డు ప్రక్కకు వెళ్లిపోయి ఓ చెట్టును ఢీకొట్టింది. అదుపు తప్పిన వ్యాన్ ఓ ఇంటిని ఢీకొట్టబోయి డ్రైవర్ అప్రమత్తం కావడం వల్ల పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంలో జనాలు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## ఇంటికి దీపం ఇల్లాలు...

# ఇల్లాలి ఆరోగ్యం అందరి బాధ్యత

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జివిఎన్ భరత లక్ష్మి



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ఇంటికి ఇల్లాలే దీపమని, ఆ ఇల్లాలు యొక్క ఆరోగ్యం కుటుంబ సభ్యుల అందరి బాధ్యతని, మహిళల్లో ఎక్కువగా గర్భముఖ క్యాన్సర్ ప్రధానమైనదని, ఇలాంటి క్యాన్సర్ బారిన పడకుండా హెచ్‌పివి వ్యాక్సిన్ ఇప్పించాల్సిన బాధ్యత కుటుంబానికి ఉందని నిజామాబాద్ ప్రధాన న్యాయమూర్తి జివిఎన్ భరతలక్ష్మి అన్నారు. బుధవారం కోర్టు సముదాయంలోని జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ సమావేశ మందిరంలో గ్రేస్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి నిజామాబాద్ బాల సదన్ విద్యార్తినిలకు గర్భం ముఖ ద్వార క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్‌లను రెండవ డోసు ఇప్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త పడడం ప్రతిఒక్కరికి ఆవవ్యకతని అందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా మహిళలు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన అధిక సంఖ్యలో బాధితులుగా ఉంటున్న ప్రస్తుత తరుణంలో హెచ్‌పివి వ్యాక్సిన్లు గర్భాశయం ముఖ ద్వార క్యాన్సర్ నిరోధకంగా పనిచేస్తుందన్నారు. ఇందూరు క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ అయిన డాక్టర్ రవీంద్రనాథ్ సూరి నిజామాబాద్ బాలసదన్ బాలికలకు చొరవ తీసుకొని వ్యాక్సిన్‌లను రెండో డోసు ఇప్పించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అంతేకాకుండా ప్రతి మహిళ విధిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల గర్భాశయ క్యాన్సర్ల బారిన పడకుండా ఉండగలిగిన వారమవుతామని అన్నారు. ఈ వ్యాక్సిన్‌లను ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్త సెక్రెటరీ ఉదయ భాస్కర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి.రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయిరెడ్డి, డిఎల్ఎస్ఎ సూపరింటెండెంట్ శైలజ, బాలసదన్ సూపరింటెండెంట్ వినోద, డిఎల్ఎస్ఎ సిబ్బంది, ఇందూరు క్యాన్సర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3 రోజుల బాబుకు వెల్‌నెస్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలోని వెల్‌నెస్ ఆస్పత్రిలో అరుదైన లేపరోటమి కోలస్టమి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆస్పత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ తెలిపారు. బుధవారం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నంకు చెందిన గంగాప్రవళిక ఈనెల 25 అయిన తర్వాత పుట్టిన బాబుకు మలవిసర్జన (మోషన్) రాకపోవటంతో మూడు రోజుల తర్వాత జూలై 28న జిల్లా కేంద్రంలోని వెల్‌నెస్ హాస్పిటల్‌కు తీసుకవచ్చినట్లు తెలిపారు. బాబుకు అన్ని రకాల పరీక్షలు చేశాక ఇంతస్టైనల్ అబ్స్ట్రక్షన్ చిన్నపేగులో దూరటంతో కడుపులో నొప్పితో పాటు యూరియన్, స్టోల్ సమస్య ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యుల బృందం లాపరోటమి అనే సాధారణ చికిత్స విధానం ద్వారా ఉదర అవయవాలను పరిశీలిస్తూ కోలోస్టమీ అనే నిర్దిష్ట రకమైన స్టోమా శస్త్ర చికిత్స ద్వారా మలం బయటకు వెళ్లటానికి పెద్దప్రేగులో ఓపెనింగ్ (స్టోమా)ను సృష్టించి విజయవంతంగా ఆపరేషన్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. వెల్‌నెస్ ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ ఆపరేషన్ హెడ్ హరికృష్ణ గౌడ్ లు మాట్లాడుతూ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నతమైన వైద్యమందించే లక్ష్యంగానే నిజామాబాద్‌లో వెల్‌నెస్ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్‌ను ప్రారంభించామని తెలిపారు. తమ హాస్పిల్ వైద్యులు 24/7 అందుబాటులో ఉంటారన ఏ సమయంలో వచ్చిన ఎటువంటి సమస్యకైనా హైదరాబాద్ వెళ్లకుండా నిజామాబాద్‌లోనే పూర్తిస్థాయి వైద్యమందించేందుకు వెల్‌నెస్ ఆస్పత్రి సిద్ధంగా ఉందని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. బాబు తల్లి గంగా ప్రవళిక మాట్లాడుతూ తన బాబుకు పుట్టినప్పటి నుండి మలవిసర్జన రాకపోవటంతో చికిత్స కోసం వెల్‌నెస్ ఆస్పత్రికి వచ్చామని తక్కువ ఖర్చుతో బాబుకు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులకు వెల్‌నెస్ ఆస్పత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనస్తేషియా వైద్యురాలు శృతి శైని, శస్త్ర చికిత్స జరిగిన బాబు, తల్లి గంగప్రవళిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో

# దుకాణ సముదాయాలకు వేలం పాట



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 23న అమావాస్య శనివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈఓ వేణు పేర్కొన్నారు. ఈ నెల 23న అమావాస్య శనివారం సందర్భంగా ఆలయం వద్ద సైకిల్ స్టాండ్ నిర్వహనకు, కొబ్బరి కాయలు, లడ్డు ప్రసాదం విక్రయానికి బుధవారం వేలం పాట నిర్వహించారు. దుకాణ సముదాయాల వేలం పాటలో కొబ్బరికాయలు, నవదాన్యాల దుకాణం కొరకు రూ.48వేలకు నిజామాబాద్‌కు చెందిన సురేష్ దక్కించుకున్నాడు. లడ్డు, పులిహోర ప్రసాదం కొరకు రూ.42వేలకు నిజామాబాద్‌కు చెందిన నితిన్ అనే వ్యక్తి దక్కించుకోగా, సైకిల్ స్టాండ్ ఏర్పాటు కు రూ. 5500లకు జాన్కంపేట్‌కు చెందిన నీలం సుమన్ లు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ సహాయకులు సుమాన్, ఆలయ ఈఓ వేణులు మాట్లాడుతూ.. అమావాస్య శనివారం రోజు మహావిష్ణువుకు ఎంతో ప్రతీకరమైన రోజున భక్తులు అష్టముఖి కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి మూల విరాట్టును దర్శిస్తే సకల దోషాలు తొలగి అష్ట ఐశ్వర్యాలు, భోగభాగ్యాలు సిద్ధిస్తాయని అన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది రఘు, ఆలయ అర్చకులు రాధా కిషన్ గౌడ్, కిషోర్, జాన్కంపేట్ గ్రామ యూత్ సభ్యులు, పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



# లయన్స్ ఆధ్వర్యంలో బెంచీల వితరణ

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో గల యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం లయన్స్‌క్లబ్ ఆఫ్ పిట్లం శాఖ ఆధ్వర్యంలో 10 బెంచీలు వితరణ చేశారు. తిమ్మానగర్ గ్రామానికి చెందిన పిట్లం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, రిటైర్డ్ తహసీల్దార్ నారాయణ వారి స్వంత నిధులతో విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంను బెంచీలు వితరణ చేసిన నారాయణను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కోఆర్డినేటర్ మరగల వేణు, జిల్లా చైర్మెన్ కిషన్, కార్యదర్శి బాలు, మాజీ అధ్యక్షుడు కాశిరెడ్డి, సొసైటీ సీఈఓ అశోక్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని వనాలే మన జీవనాధారం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనకాల గల అటవీ ప్రాంతంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం అయన మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో ప్రకృతి ప్రసాదించిన పచ్చని వనాలే మనకు జీవనాధారంగా బ్రతుకుతున్నామని పచ్చని చెట్లు లేనిది ఆక్సిజన్ లేదు. మంచి ఆక్సిజన్ కావాలంటే ప్రతి ఇంటి వద్ద చెట్లు పంచడం మన ముఖ్య కర్తవ్యంగా భావించాలని అన్నారు. లేనట్టయితే అనారోగ్య పాలై ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితులు వస్తాయని వచ్చాయని అన్నారు. పచ్చని చెట్లని నాటే కార్యక్రమం ప్రతి ఒక్కరూ విధిగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, ఎఫ్.ఆర్.ఓ, గణేష్, ఎఫ్,బి.ఓలు బీట్ అధికారులు జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, మండల నాయకులు రాథోడ్ సజన్, సురేందర్ రాథోడ్, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనపై జిల్లాస్థాయి శిక్షణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ, శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించినట్లు జిల్లా వైద్యారోగ్యధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం ఆగస్టు 11న జిల్లావ్యాప్తంగా 119 సంవత్సరాల వయస్సు గల వారికి నులి పురుగుల నిర్మూలన కోసం అల్బెండజోల్ మాత్రలు వేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో హాస్టల్స్, మతపరమైన పాఠశాలలు కళాశాలల్లో ఈ అల్బెండజోల్ మాత్రలు అందించబడుతుందన్నారు. వేసుకోనట్లయితే మలి విడత ఆగస్టు 18న తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, విద్యాశాఖ అకాడమిక్ మానిటర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమశాఖ నుండి సీడీపీఓ సౌందర్య, వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు, ఎంఈఓలు, సీడీపీఓలు పాల్గొన్నారు.

# అడెల్లి ఆలయ భూకబ్జాలపై విడిసిల బెదిరింపులు

**అడెల్లి ఆలయంపై ప్రయివేట్ వ్యక్తుల పెత్తనం**
**ఏడాది గడిచినా విగ్రహ ప్రతిష్ఠాపనకు నోచుకోని వైనం**

**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి మహా పోచమ్మ ఆలయ భూ కబ్జాలు కలకలం కథనం ప్రజాపక్షం దినపత్రికలో రావడంతో కొందరు వీడీసి సభ్యులు బెదిరింపులకు దిగుతున్నారు.తప్పుడు సమాచారాన్ని వార్తగా సృష్టిస్తున్నారని,మీరు ఎక్కడున్నారో చెప్పండి కలుస్తామంటూ విడిచి సభ్యులు అంతర్గాలంలో పదేపదే బెదిరింపులకు దిగుతున్నారు. వాస్తవాలను రాస్తే జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు అక్రమాలకు తావు లేకుండా అవుతుందేమోనని భయంతో ఈ రకమైన ఆలోచన ఎంచుకున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమాలకు, కబ్జాలకు చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని పలువురు అంటున్నారు. అలాగే అడెల్లి మహా పోచమ్మ ఆలయ నిర్మాణం పూర్తయి ఏడాది గడుస్తున్నా, విగ్రహ ప్రతిష్ఠాపనకు నోచుకోకపోవడంపై మండల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, వివిధ కారణాల వల్ల ప్రతిష్ఠాపన వాయిదా పడుతోంది. దీనికి ప్రధానంగా గ్రామస్థుల లోని కొందరు వ్యక్తుల పెత్తనమే కారణమని ఆరోపణలు వెలువడుతున్నాయి. విగ్రహ ప్రతిష్ఠాపనకు అడ్డుగా ఉన్న వ్యక్తులు ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా, తమ ఆధ్వర్యంలోనే ప్రతిష్ఠాపన చేస్తామని పట్టుబడుతున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం కోసం గ్రామస్థుల నుంచి విరాళాలు వసూలు చేయాలని వారు యోచిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదే విషయంపై ఇటీవల గ్రామ పెద్దలు, గ్రామస్థుల మధ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో, ఆలయ వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటున్న వ్యక్తులను గ్రామస్తులు గట్టిగా నిలదీశారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఆలయాన్ని ప్రభుత్వం ద్వారానే ప్రతిష్ఠాపన చేయాలని వారు డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ ఉదాసీనత గ్రామంలో నెలకొన్న ఈ పరిస్థితిపై దేవాదాయ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఆలయ నిర్మాణం పూర్తయినప్పటికీ, ప్రతిష్ఠాపన విషయంలో అధికారులు చొరవ చూపకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్లనే ఆలయ ప్రారంభోత్సవం ఆలస్యమవుతోందని, దీనివల్ల గ్రామస్థుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు వాపోతున్నారు. ఆలయం నిధుల దుర్వినియోగం,ఇతర సమస్యలు తలెత్తకుండా దేవాదాయ శాఖ వెంటనే స్పందించి విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరిస్తున్నారు. అడెల్లి గ్రామస్తులందరూ ఐక్యంగా ఈ సమస్యను ఎదుర్కొని, మహా పోచమ్మ ఆలయాన్ని త్వరగా ప్రారంభించాలని ఆకాంక్షిస్తున్నారు.



## వేల్పూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** విద్యార్థుల ముఖ గుర్తింపు ఆధారంగా వారి హాజరును సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం నాడు ఆయన వేల్పూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మొదటగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై గ్రామాల వారీగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులను పరిష్కరించారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్ళిన కలెక్టర్ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపిడిఓ బాలకిషన్‌ను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ప్రజాపాలన సేవాకేంద్రం కొనసాగుతున్న ఫ్లెక్సిని ఏర్పాటు చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న సేవలు, మందుల వివరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే ప్రసవాలు జరిగేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. నూలీ పురుగుల నివారణ మాత్రల పంపిణీ, వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించడం చేయాలని డాక్టర్ వీణకు సూచించారు. లింగ నిర్ధారణ ,భ్రూణ హత్యలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆసుపత్రిలో బేబి వార్మర్లు పనిచేయడంలేదని తెలుసుకున్న కలెక్టర్ స్పందించి వెంటనే సంబంధిత అధికారితో ఫోన్‌లో మాట్లాడి ప్రతి ఆసుపత్రిలో వాటిని తప్పకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఎరువుల పంపిణీ సమయంలో టోకెన్ పద్ధతి ద్వారా పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు.

# జయశంకర్ ఆశయాలే మార్గదర్శి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జయశంకర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, రాజస్వ అధికారి లోకేశ్వర్ రావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్, పంచాయతీ అధికారి భిక్షపతి, రమణా శాఖ అధికారి రాంచందర్, సహకార శాఖ అధికారి బిక్కు, పరిపాలన అధికారి కిరణ్, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**జయశంకర్‌కు ఘన నివాళులు**

**ప్రజాపక్షం/తాండూర్ :** తెలంగాణ ఆత్మగా భావించే ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం తాండూర్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎపిఓ నందకుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సిరంగి శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెట్టం విష్ణు కళ్యాణ్, పుట్ట శ్రీనివాస్, షేక్ అహ్మద్, కె.అంజి, మాణిక్‌రావు, విజయ్, శ్రీనివాస్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** ఏరియాలోని జిఎం కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం ఎం.శ్రీనివాస్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎన్. సత్యనారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్‌రెడ్డి, డిజిఎంలు రాజేశ్వర్, రాజన్న, ఆనంద్ కుమార్, మల్లయ్య, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, నరేష్, జక్కా రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, సీనియర్ పిఓ పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ఆవిర్భావానికి ప్రేరణనిచ్చింది జయశంకర్**

**ప్రజాపక్షం/మందమర్రి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రేరణనిచ్చిన ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం జిఎం జి.దేవేందర్ అధ్యక్షతన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.ఎం విజయప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ పటేల్, సిఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, సీనియర్ పిఓ శంకర్, హెచ్ఓడిలు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**కాసిపేట ఎంపిపి కార్యాలయంలో నివాళులు అర్పించిన అధికారులు**

**ప్రజాపక్షం/కాసిపేట :** తెలంగాణ ఉద్యమ దిక్సూచి, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని కాసిపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి షేక్ సప్దర్ అలీ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు అనిర్వచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ముత్యాల నాగేష్, నేరెళ్ల నర్సింగం, బుర్ర ప్రకాష్ గౌడ్, గద్దం రామస్వామి, రొడ్డ పద్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, ఎంపిపి కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

**నిర్మల్ జిల్లాలో ఘనంగా జయశంకర్ జయంతి**

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలను బుధవారం నిర్మల్ జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

**జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక వేడుకలు..**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణసిద్ధాంత కర్తగా, ఉద్యమకారునిగా, రచయితగా, మేధావిగా సుపరిచితులని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

**జిల్లా ఖజానా కార్యాలయం..**

ఖజానా శాఖ అధికారులు జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. డిటిఓ సరోజ మాట్లాడుతూ, తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరించి, ఉద్యమం వైపు నడిపించారని అన్నారు.

**జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం..**

పోలీసు యంత్రాంగం, సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

**రాజకీయ నాయకుల నివాళులు..**

జిల్లాలో పలువురు రాజకీయ నాయకులు జయశంకర్ సార్‌కు నివాళులర్పించారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో పాల్గొని ప్రజలను చైతన్యపరిచిన మహోన్నతుడని కొనియాడారు. బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనలో జయశంకర్ కృషి ఎంతో ఉందని, ఎందరో ఉద్యమకారులను తయారుచేసిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు.

**విద్యాసంస్థల్లో వేడుకలు ..**

నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

**ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిఏఓ పద్మ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**జయశంకర్ జయంతి**

**ప్రజాపక్షం/తిర్యాణి :** తిర్యాణి మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి తహశీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగం అమోఘం. ఆయన సేవలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**జయశంకర్ బాటలో ప్రతిఒక్కరూ నడవాలి**

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఆచార్య జయశంకర్ చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని జిల్లా అధ్యక్షులు మిర్యాల సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్ ఆధ్వర్యంలో నగరంలోని కంఠేశ్వర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో రేఖాప్రసాద్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి : కలెక్టర్**

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ సిద్ధాంకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మన మందించే నిజమైన నివాళి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని కంఠేశ్వర్ చౌరస్తా వద్ద గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ దిలీప్‌కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, సుదం లక్ష్మీ, అంజనేయులు, శంకర్, శ్రీనివాస్, రాజేశ్వర్, హన్మాండ్లు, చారి పాల్గొన్నారు.